# నిరంతరం ప్రజాసేవే లక్ష్యం

- మరింత సేవ చేసేందుకు మీ ఆశీర్వాదం కావాలి
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- లబ్ధిదారులకు బీసీబంధు చెక్కులు, గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలు అందజేత
- చిన్నకోడూర్ మండల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, అక్టోబర్ 6: రాష్ట్రానికి సిద్దిపేట మోడల్ కాగా, దేశానికి తెలంగాణ రాష్ట్రం రోల్‌మోడల్‌గా మారిందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట అభివృద్ధి ఎలా జరిగిందో మీరే చూస్తున్నారని, ఒకప్పుడు సిద్దిపేటకు ఇప్పుడు సిద్దిపేటకు ఎంతో మార్పు ఉన్నదని, ఇదే స్ఫూర్తితో మరింత సేవ చేసేందుకు మీ ప్రేమ, ఆశీర్వాదం కావాలన్నారు. మీ కోసం నిత్యం 18 గంటలు శ్రమిస్తున్నానని, సిద్దిపేట ప్రజలే కుటుంబంగా రాత్రింబవళ్లు కష్టపడుతున్నానని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు చెప్పారు. సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్‌లో శుక్రవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కుల వృత్తుల వారిని ప్రోత్సహించేందుకురూ.లక్ష బీసీబంధు చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని 400 మంది లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులు, 400మందికి రూ.3లక్షల గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలు, చిన్నకోడూర్ మండలం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ, వెట్టిచాకిరీ విముక్తి కింద బాధితులకు స్థల పట్టాలు పంపిణీ, కులసంఘ భవనాలకు నిధులు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి మంత్రి హాజరై మాట్లాడారు. సిద్దిపేట గౌరవాన్ని పెంచానని, మీరిచ్చిన బలంతో సీఎం కేసీఆర్ ఆశీస్సులతో సిద్దిపేటను ఇంకా మరింత అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా ఎదురు చూపులు చూసిన కోరికలు తీర్చానని, గత పాలకుల మాటలు కేవలం గోడమీద రాతలు, ఎన్నికల్లో నినాదాలు మాత్రమేనని, సీఎం కేసీఆర్ చొరవతో సిద్దిపేటకు గోదావరి జలాలు, సిద్దిపేట జిల్లా, సిద్దిపేటకు రైలు ఇవాళ నిజం చేసుకున్నామని పేర్కొన్నారు. సిద్దిపేట ప్రజాసేవ కోసమే నిరంతరం నా ప్రయత్నం, తపన ఉంటుందని, అన్ని రంగాల్లో సిద్దిపేట ప్రగతి సాధించినట్లు, చదువులకు నిలయంగా, సిద్దిపేటలో ఐటీ టవర్ ఏర్పాటుతో వెయ్యిమందికి ఉద్యోగాలు లభించాయని చెప్పారు. ఎక్కడ ఉన్నా సిద్దిపేటకు వస్తేనే నాకు తృప్తిగా ఉంటుందని, బీఆర్ఎస్ పార్టీ, మంత్రిగా పనిచేస్తూనే నా కుటుంబమైన సిద్దిపేట ప్రజలు బాగుండాలన్నదే తన మనస్సులో ఉంటుందని చెప్పారు. మరింత అభివృద్ధి చేసుకుందామని మంత్రి చెప్పారు. జిల్లాలో అత్యధికంగా బీసీ రుణాలు అందించినట్లు, రాష్ట్రంలోనే సిద్దిపేట మొదటిస్థానంలో నిలిచిందని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ మంజులారాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ శ్వేత

# రుతుప్రేమపై అవగాహన పెంచుకోవాలి

సిద్దిపేటరూరల్, అక్టోబర్ 6: రుతుప్రేమపై ప్రతి మహిళా అవగాహన పెంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సీపీ శ్వేత, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, డాక్టర్ శాంతి అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలంలోని పుల్లూరు గ్రామంలో రుతుప్రేమపై అవగాహన కల్పించారు. ప్రతి మహిళ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు. మహిళల ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం బాగుంటుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. మంత్రి హరీశ్‌రావు ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో రుతుప్రేమ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. మెన్‌స్ట్రువల్ కప్పును తప్పకుండా వాడాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవీరాంచందర్‌రావు, జడ్పీటీసీ శ్రీహరిగౌడ్, సర్పంచ్ పల్లె నరేశ్‌గౌడ్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు, మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో చిన్నకోడూరు ఆదర్శం

## జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ


చిన్నకోడూరులో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్, ఎంపీపీ

చిన్నకోడూర్, అక్టోబర్ 6: ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు సహకారంతో చిన్నకోడూరు మండలంలో అభివృద్ధి దూసుకుపోతున్నదని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు. మండలంలోని రామంచలో శుక్రవారం రూ.10 లక్షలతో గౌడ కమ్యూనిటీ భవనం, రూ.20లక్షలతో ఎస్సీ కాలనీ, దాసరివాడ, పెద్దకోడూర్ ఎల్లమ్మ ఆలయం సమీపంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ కూర మాణిక్యరెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. చంద్లాపూర్, పెద్దకోడూరు, చిన్నకోడూరు గ్రామాల్లో బతుకమ్మ చీరలు, ఎల్ఈడీ లైట్లు ఉపాధి కూలీలకు బ్యాగులు, వాటర్‌బాటిళ్లు అందించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు కృషితో మండలం అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందున్నదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళారవిగౌడ్, ఎంపీటీసీ దుర్గారెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రమౌళిగౌడ్, సర్పంచ్ స్వరూపాఎల్లాగౌడ్, ఎంపీటీసీ పద్మమల్లేశంగౌడ్, సర్పంచ్ సంతోషీవిక్రమాదిత్య, ఎంపీటీసీ లక్ష్మీయాదవరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాంచంద్రం, మాజీ సర్పంచ్ శ్రీకాంత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఉమేశ్‌చంద్ర, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, గంగాపూర్ సొసైటీ చైర్మన్ కనకరాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండం రవీందర్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# క్రీడల హబ్‌గా సిద్దిపేట

- ఆర్థిక వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- జయశంకర్ స్టేడియంలో బాస్కెట్‌బాల్, షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులు ప్రారంభం


బాస్కెట్‌బాల్ కోర్టును ప్రారంభిస్తున్న
మంత్రి హరీశ్‌రావు, పక్కన టీఎస్‌ఈడబ్ల్యుడీసీ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి

సిద్దిపేట, అక్టోబర్ 6: క్రీడాభివృద్ధికి పెద్దపీట వేసి రూ.11కోట్లు మంజూరు చేశామని, స్పోర్ట్స్ క్లబ్ కోరిక మేరకు గ్రామీణ క్రీడలైన కబడ్డీ, ఖోఖో, రన్నింగ్ ట్రాక్ మంజూరు చేస్తున్నట్లు ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. పట్టణంలోని జయశంకర్ స్టేడియంలో బాస్కెట్ బాల్, షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులను రాష్ట్ర విద్య, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీఎస్ఈడబ్ల్యూఐడీసీ) చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. కాసేపు బ్యాడ్మింటన్ ఆడారు. అనంతరం బాస్కెట్‌బాల్ ఆటను ఆసక్తిగా వీక్షించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అన్ని క్రీడలకు సిద్దిపేట నిలయంగా మారిందని పేర్కొనన్నారు. సింథటిక్ ట్రాక్‌తో బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటు చేశామని క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర, జాతీయస్థాయిలో సిద్దిపేటకు ఖ్యాతి తీసుకురావాని క్రీడాకారులను కోరారు. అనంతరం టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా మం త్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవ తీసుకుని సిద్దిపేట క్రీడాభివృద్ధికి చేసిన కృషిని వివరించారు. ఈ మేరకు మంత్రి చేతుల మీదుగా వాలీబాల్ అకాడమీలో క్రీడాకారులకు అడ్మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాలసాయిరాం, సిద్దిపేట స్పోర్ట్స్ క్లబ్ అన్ని క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, పీఈటీలు పాల్గొన్నారు.

# ప్రజావసరాలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన

- పోలీస్‌శాఖను బలోపేతం చేసి ప్రజలకు భరోసా కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే..
- ప్రజలకు అందుబాటులో ఫైర్‌స్టేషన్
- హుస్నాబాద్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- హుస్నాబాద్‌లో ఫైర్‌స్టేషన్, మున్సిపల్ పార్కు ప్రారంభం, హెల్త్ సబ్‌సెంటర్‌కు శంకుస్థాపన


హుస్నాబాద్ ఫైర్‌స్టేషన్ అధికారులు, సిబ్బందితో
ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు

హుస్నాబాద్, అక్టోబర్ 6: రాష్ట్రంలోని ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ప్రజారంజకంగా పాలన సాగిస్తున్నదని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని ఆర్టీసీ డిపో వెనుక బీఎల్ఆర్ కాలనీలో రూ.25లక్షలతో నిర్మించిన మున్సిపల్ పార్కు, ఓపెన్ జిమ్‌ను, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఫైర్ స్టేషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. బీఎల్ఆర్ కాలనీలో రూ.20లక్షలతో నిర్మించనున్న హెల్త్ సబ్‌సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తూ ప్రజల్లో భద్రతకు భరోసా ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. విపత్తుల సమయంలో అందుబాటులో ఉండేలా హుస్నాబాద్‌కు ఫైర్‌స్టేషన్ 18మంది రెగ్యులర్ సిబ్బందితో సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నదని చెప్పారు. హుస్నాబాద్ పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి, అమలుచేస్తున్న పరిశుభ్రత కార్యక్రమాలకు జాతీయ అవార్డులు వచ్చాయన్నారు. విద్య, వైద్యం అందుబాటులోకి తేవడం, రోడ్లు, భవనాల నిర్మాణాలు రికార్డుస్థాయిలో జరగడం, అన్ని డివిజన్ కార్యాలయాల ఏర్పాటుతో హుస్నాబాద్ పట్టణ రూపురేఖలు మారిపోయాయన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి కరీం, మున్సిపల్ చైర్‌పర్సన్ రజితావెంకట్, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనీ తిరుపతిరెడ్డి, మున్సిపల్‌కమిషనర్ రాజశేఖర్, పెరుక భాగ్యరెడ్డి, గూల్ల రాజు, గోవిందు రవి, జనగామ రత్న, హరీశ్, మిర్యాల రమేశ్, శ్రీనివాస్, పద్మ, వల్లపు రాజు, శంకర్‌రెడ్డి, అయూబ్, గోపాల్‌రెడ్డి, రవీందర్, రమేశ్‌నాయక్, విజయభాస్కర్, రాజు, భూపతిరెడ్డి, చిరంజీవి, ఇంతియాజ్, నిఖిత పాల్గొన్నారు.